**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేది : 29 జూన్, 2023.

**శ్రీయుత వై.ఎస్.జగన్మోహన రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రివర్యులు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : కూనవరం మండలంలో వరద తాకిడికి గురైన అన్ని గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా గుర్తించి నష్టపరిహారం, ఆర్ & ఆర్ ప్రకటించాలని కోరుతూ..**

**అయ్యా!**

అల్లూరి సీతారామరాజు (ఎ.ఎస్.ఆర్. రంపచోడవరం) జిల్లా కూనవరం మండలంలో నేను ఈ నెల 21, 22, 23 తేదీలలో పాదయాత్ర చేశాను. గ్రామ ప్రజలను కలుపుకొని మాట్లాడాను. 2022 జూలై నెలలో వచ్చిన వరదలకు ఈ మండలంలో 48 గ్రామాలు నీట మునిగాయి. కానీ పోలవరం నిర్వాసితుల లిస్టులో మొదటి దశలో ఒక గ్రామాన్ని ప్రాధాన్యతగా గుర్తించారు. 2 గ్రామాలను పెదర్కూర్, పంద్రజుపల్లి గ్రామాలను పాక్షికంగా (సగం) గుర్తించారు. 31 గ్రామాలు పూర్తిగా, 7 గ్రామాలు పాక్షికంగా మునుగుతున్నా ప్రభుత్వం గుర్తించలేదు. అలాగే ప్రాజెక్ట్ ముంపులో ఉన్న 12 గ్రామాల రైతుల భూములకు ఇంకా నష్టపరిహారం ఇవ్వలేదు. దీనివల్ల రైతులు వ్యవసాయం సాగు చేయలేకపోతున్నారు.

41.15లో మొదటి విడత ఆర్ & ఆర్ చేర్చిన బొజ్జరాయిగిడెం గ్రామానికి, ఎటపాక మండలం రాయనపేట గ్రామంలో ఆర్ & ఆర్ గ్రామం కాలనీ కట్టించారు. కానీ ఆ గ్రామం 2022 జూలైలో వచ్చిన వరదలకు మునిగిపోయింది. గత వరదలో 36.37 వద్దనే మండలం అంతా మునిగిపోయిన పరిస్థితి. మండలంలో మునగని 8 గ్రామాల చుట్టూ వరద చేరడం వల్ల మౌలిక వసతులు, రోడ్లు, విద్యుత్ ఉండదు. అలాగే నిత్యావసర సరుకులు కొనుగోలుకు చాలా ఇబ్బందులకు గురవుతారు. దానితోపాటు వైద్య సదుపాయం కూడా అందదు.

దాదాపు మొత్తం 56 రెవెన్యూ గ్రామాలు గోదావరి వరదతోపాటు పోలవరం బ్యాక్ వాటర్ వల్లా ముంపుకు గురవుతున్నాయి. ప్రభుత్వం ఇవేవీ పట్టించుకోకుండా రెండవ దశలో 10 గ్రామాలను మాత్రం ప్రస్తుతం ప్రకటించింది. 48 గ్రామాలను ఆర్ & ఆర్లో చేర్చి ప్రకటించాలి. ఒకేసారి కూనవరం మండలంలో వరద తాకిడికి గురైన, వరద చుట్టుముట్టిన అన్ని గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా గుర్తించి వారికి నష్టపరిహారం ఆర్ & ఆర్ ప్యాకేజి ప్రకటించాలని, ఇంటికి ఇల్లు, ఆర్ & ఆర్ ప్యాకేజి ప్రకారం అందరికి డబ్బులు చెల్లించి ముంపు లేని చోట ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరుతున్నాము. ఈ సంవత్సరం వరదలు రాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని సౌకర్యాలు సిద్ధం చేయాలని కోరుతున్నాను. మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆర్ & ఆర్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయగలరని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి